316) దేసాక్షి / సామ

ప॥ ఎంత సోదించి చూచినా యెన్నెన్ని చదివినా । వింతలైన నీమూర్తి వెస దెలిసేనా ॥

చ॥ లోకములో సముద్రములోతు చెప్పగరాదట । ఆకాశ మింతింతని యనరాదట ।
మేకొని భూరేణువులు మితి వెట్టగరాదట । శ్రీకాంతుడ నీమహిమ చెప్పిచూపవశమా ॥

చ॥ అల గాలి దెచ్చి ముడియగా గట్టగరాదట । వెలయ గాలము గంటువేయరాదట ।
కలయ నలుదిక్కులకడ గానగరాదట । జలజాక్ష నీరూపు తలపోయగలనా ॥

చ॥ కేవలమైననీమాయ గెలువనేరాదట । భావించి మనసు జక్కబట్టరాదట ।
దేవ యలమేల్మంగపతివి నీశరణే గతి । శ్రీవేంకటేశ నిన్ను జేరి కొల్వవశమా ॥